# లక్ష్మీనారసింహుడికి నిత్యార్చనలు



స్వామి, అమ్మవార్ల నిత్య తిరుకల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, అక్టోబర్ 3 : యాదగిరిగుట్ట దివ్యక్షేత్రంలో లక్ష్మీ నారసింహుడి నిత్యోత్సవాలు అత్యంత వైభవంగా సాగాయి. సుప్రభాతం నుంచి పవళింపు సేవ వరకు స్వామి, అమ్మవార్ల నిత్య కైంకర్యాలు పాంచరాత్రాగమశాస్త్రం ప్రకారం జరిగాయి. మంగళవారం తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించారు. తిరువారాధన నిర్వహించి ఉదయం ఆరగింపు చేపట్టారు. స్వామివారికి నిజాభిషేకం, తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టారు. సుదర్శన నారసింహహోమం పాంచరాత్రాగమశాస్త్రరీతిలో సాగింది. ఉదయం ఆలయ వెలుపలి ప్రాకార మండపంలో సుదర్శన ఆళ్వారులను కొలుస్తూ సుదర్శన నారసింహ హవనం జరిపారు. వెలుపలి ప్రాకార మండపంలో స్వామి, అమ్మవార్లను దివ్యమనోహరంగా అలంకరించి గజవాహన సేవ చేపట్టారు. అనంతరం స్వామి, అమ్మవార్ల నిత్య తిరుకల్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కల్యాణాన్ని వీక్షించారు. ఆలయ ముఖ మండపంలో సువర్ణమూర్తులకు పలు దఫాలుగా సువర్ణ పుష్పార్చనలు జరిగాయి. సాయంత్రం స్వామి, అమ్మవార్ల తిరువీధి, దర్బార్ సేవలో భక్తులు పాల్గొని తరించారు. రాత్రి అమ్మవారికి శయనోత్సవ సేవ జరిపారు. క్షేత్రపాలకుడైన ఆంజనేయ స్వామిని ఆరాధిస్తూ ఆకు పూజ చేపట్టారు. హనుమంతుడిని సింధూరంతో అలంకరించి అభిషేకించారు. తమలపాకులతో అర్చన చేపట్టారు. స్వామికి ఇష్టమైన వడపప్పు, బెల్లం, అరటి పండ్లను నైవేద్యంగా సమర్పించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పాతగుట్ట ఆలయంలో ఆర్జిత పూజలు నిర్వహించారు. స్వామి వారిని సుమారు10 వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలు కలుపుకుని ఆలయ ఖజానాకు రూ.34,46,266 ఆదాయం సమకూరిందని ఆలయ ఈఓ ఎన్. గీత తెలిపారు.



గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

## అభివృద్ధికి మద్దతుగా చేరికలు

- భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి, అక్టోబర్ 3 : అభివృద్ధికి మద్దతుగా వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కప్రాయపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాచమల్ల వెంకటేశ్, గోడల శ్రీనివాస్ గౌడ్, మరో కార్యకర్త కలిసి గ్రామ సర్పంచ్ గోడల ప్రభాకర్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాగీరు సత్యనారాయణగౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో హైదరాబాద్‌లో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు లింగాల శ్రీనివాస్‌గౌడ్, మన్నె భాస్కర్, కంటే నాగేందర్‌యాదవ్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కే ప్రజల మద్దతు

- దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్
- గడ్డమీదితండాలో 50 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక



పెద్దఅడిశర్లపల్లి : బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

పెద్దఅడిశర్లపల్లి, అక్టోబర్ 3 : రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలతో బీఆర్ఎస్ పార్టీకి ప్రజల మద్దతు లభిస్తున్నదని దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం గడ్డమీదితండాకు చెందిన 50 మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వచ్చాకే గిరిజన తండాలు గ్రామపంచాయతీలుగా మారి అభివృద్ధి చెందాయని తెలిపారు. స్వరాష్ట్రంలో పేదల జీవితాల్లో వెలుగులు నిండాయని పేర్కొన్నారు. మండలంలోని ప్రతి గిరిజన తండాకు బీటీ రోడ్డు వేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వల్లపురెడ్డి, నాయకులు రవికుమార్, రాయినబోయిన శ్రీనివాస్, అతర్వపల్లి నర్సింహ పాల్గొన్నారు.

చందంపేట : మండలంలోని బండమీదితండాకు చెందిన 30 మంది, యాపలపాయతండాకు చెందిన 10మంది, చిత్రియాలకు చెందిన 30 మంది వేర్వేరుగా ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో రైతు బంధు అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య, ఉపాధ్యక్షుడు రాజవర్ధన్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మల్లారెడ్డి, మున్నయ్యయాదవ్, కేతావత్ సుశీలాశంకర్‌నాయక్, రాములు గౌడ్, రజిని, మోహనయ్య, శంకర్, వెంకటయ్య, రామలింగం, మోహన్, సత్యనారాయణ, వెంకటయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.



నార్కట్‌పల్లి : గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి

## కాంగ్రెస్‌ను నమ్మితే మళ్లీ చీకటి రోజులే

- నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరిక


కేతేపల్లి, అక్టోబర్ 3 : కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పే మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ సూచించారు. మండలంలోని కొత్తపేటకు చెందిన ముస్లిం మైనార్టీ నాయకుడు షేక్ లతీఫ్‌తోపాటు పలువురు ఇతర పార్టీల నాయకులు మంగళవారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నుంచి పెద్దఎత్తున బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు 3 గంటలకు మించి కరెంటు ఇవ్వరని పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో పాతరోజులు వస్తాయని తెలిపారు. రాష్ట్రంలో సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న బీఆర్ఎస్‌కు మద్దతు తెలిపి మూడోసారి కేసీఆర్‌ను సీఎం చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బచ్చు జానకిరాములు, ఉప సర్పంచ్ తండు రాములు, నాయకులు దాసరి సునీత, ఊర యాదగిరి, సైదులు, లింగయ్య, యాదగిరి, సత్యనారాయణ పాల్గొన్నారు.

**పలువురు శాలివాహనులు బీఆర్ఎస్ చేరిక..**

నార్కట్‌పల్లి : మండలంలోని ఎల్లారెడ్డిగూడెంలో శాలివాహన కులస్తులు పలువురు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గూలాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ మేడి పుష్పలతాశంకర్, చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండూరు శంకర్, పీఏసీఎస్ చైర్మన్ రేగట్టె నారాయణరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మూడోసారి బీఆర్ఎస్‌దే అధికారం

- డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి
- కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరిక



కాంగ్రెస్, బీజేపీ నాయకులకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట, అక్టోబర్ 3 : రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం యాదగిరిగుట్ట పట్టణంలోని గొంగిడి నిలయంలో ఆలేరు మండలం రాఘవాపురానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఉప సర్పంచ్ కుడుదుల ఎల్లేశ్, గ్రామశాఖ అధ్యక్షుడు వస్పరి మల్లేశం, బీజేపీ గ్రామశాఖ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్, కాంగ్రెస్ మాజీ వార్డు సభ్యుడు గౌడ అంజయ్యతో పాటు 300 మంది, టంగుటూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన జూకంటి సత్తయ్య, గ్రామ ఉపాధ్యక్షుడు కల్లెపు శ్రీనివాసులు, పాల సంఘం డైరెక్టర్ మారోజు స్వామి, కాంగ్రెస్ యువజన విభాగం నాయకుడు కల్లెపు నాగరాజుతోపాటు 200 మంది, రాజాపేట మండలం నెమిలకు చెందిన రజక సంఘం అధ్యక్షుడు పిడిశెట్టి స్వామి, ఉపాధ్యక్షుడు సట్టోల్ల సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వరిమడ్ల కొండయ్య, పిడిశెట్టి సత్తయ్యతోపాటు 150 మంది నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి డీసీసీబీ చైర్మన్ గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలవుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీలను నమ్ముకంటే దేశాన్ని అమ్మేస్తారని పేర్కొన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మాయమాటలు చెప్పి దొంగదారిన అధికారంలోకి రావాలని కాంగ్రెస్, బీజేపీ ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. వారికి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు గడ్డమీది రవీందర్ గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంగుల శ్రీనివాస్‌యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ మొగులగాని మల్లేశ్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు ఆరె రాములు, రాఘవాపురం సర్పంచ్ శ్రీరాంప్రసాద్, ఎంపీటీసీ జూకంటి అనూరాధ, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు యాకూబ్, వెంకటేశ్, కరికె మల్లేశ్, యువజన విభాగం నియోజకవర్గ సెక్రటరీ జనరల్ పరిదె సంతోశ్, ఉప్పల రాజు, మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు మామిడాల అంజయ్య, యువజన విభాగం గ్రామశాఖ అధ్యక్షుడు మామిడాల పరశురాం పాల్గొన్నారు.



వేములపల్లిలో బీఆర్ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

## సంక్షేమ పథకాలు చూసే బీఆర్ఎస్‌లో చేరికలు

- మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు
- కాంగ్రెస్, సీపీఎం, బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు

వేములపల్లి, అక్టోబర్ 3 : రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఆయా పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మంగళవారం వేములపల్లి మండల కేంద్రంతోపాటు మొల్కపట్నం గ్రామానికి చెందిన సుమారు 200 మంది కాంగ్రెస్, సీపీఎం పార్టీలకు చెందిన కార్యకర్తలు బీఆర్ఎస్ వేములపల్లి మండలాధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, సర్పంచ్ చిర్ర మల్లయ్యయాదవ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్నివర్గాల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. పార్టీలో చేరిన వారిలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పుట్టల సందీప్, పుట్టల మధు, దైద జానయ్య, నెమ్మాది రజనీకాంత్, పుట్టల వేణు, విజయ్, కనకయ్య, వెంకటమ్మ, మచ్చ సైదులు, వడ్డె చంటి, ఎల్లమ్మ, అంజమ్మ, సుమంత్‌తోపాటు మొల్కపట్నం గ్రామానికి చెందిన వడ్డెగాని సైదులు ఉన్నారు.